తెలుగు దినపత్రిక
# డైలీ రిపోర్ట్
DAILY REPORT




సంపుటి: 1 సంచిక: 50 పేజీలు: 4 ఎడిటర్ : బక్క రవీందర్ ప్రచురణ: తెలంగాణ గురువారం 19 -9-2024 వెల: 5/రూ -

# తెలంగాణ వడ్డించిన విస్తరి

## 'ఎంఎస్ఎంఈ పాలసీ 2024' ఆవిష్కరణలో సీఎం రేవంత్‌రెడ్డి



'ఎంఎస్ఎంఈ పాలసీ 2024' ఆవిష్కరణలో సీఎం రేవంత్‌రెడ్డి

- వ్యవసాయ కుటుంబాలు ఉపాధి, వ్యాపార రంగాల్లోనూ ఎదగాలి
- స్కిల్స్ యూనివర్సిటీ కోసం రూ.500 కోట్ల కార్పస్ ఫండ్ సేకరిస్తాం
- అప్పట్లో ఏపీలో ఎకరం అమ్మితే తెలంగాణలో పదెకరాలు వచ్చేవి
- ఇప్పుడు ఇక్కడ ఎకరం అమ్మితే.. ఏపీలో వందెకరాలు కొనొచ్చు..

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం వడ్డించిన విస్తరి వంటిదని.. చైనా బయట పెట్టుబడులకు తెలంగాణ గమ్యస్థానంగా నిలిచేందుకు అనేక అనుకూలతలు ఉన్నాయని ముఖ్యమంత్రి ఎను ముల రేవంత్‌రెడ్డి చెప్పారు. సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) రంగం బలోపేతంతో వేగంగా ఆర్థికాభివృద్ధి సాధిస్తామని పేర్కొన్నారు. ఎంఎస్ఎంఈల ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చి.. ప్రస్తుతం రూ.3 లక్షల కోట్లుగా ఉన్న రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను 2028 నాటికి రూ.7 లక్షల కోట్లకు చేర్చడం లక్ష్యంగా పనిచేస్తామని ప్రకటించారు. బుధవారం హైదరాబాద్ శిల్ప కళావేదికలో 'తెలంగాణ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల పాలసీ%-%2024'ని సీఎం రేవంత్ ఆవిష్కరించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, పరిశ్రమల శాఖ అధికారులు, పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్న ఈ భేటీలో పారిశ్రామిక ప్రగతికి సంబంధించిన పలు అంశాలను సీఎం ప్రస్తావించారు. పెట్టుబడులతో సంపద పెంచుతాం "ఏ రంగంలోనైనా పాలసీ లేకుండా పురోగతి సాధ్యం కాదు.

## అప్పులే చెబుతారా..?

# అభివృద్ధి లేదా..?



2లో


### సీఎం రేవంత్‌పై హరీశ్‌రావు ధ్వజం

మెదక్ మున్సిపాలిటీ: రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి గురించి ప్రస్తావించకుండా అప్పుల గురించి పదేపదే మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ పరువు తీస్తున్నారని

## చంద్రయాన్-4కు గ్రీన్‌సిగ్నల్

- శుక్రయాన్-1 మిషన్‌కూ పచ్చజెండా
- ఎన్జీఎల్వీ అభివృద్ధికి సైతం ఆమోదం
- రబీ ఎరువుల సబ్సిడీకి 24 వేల కోట్లు
- 35 వేల కోట్లతో పీఎం ఆశా కొనసాగింపు
- గిరిజనుల అభివృద్ధికి 79 వేల కోట్లు
- కేంద్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18: చంద్రుడిపైకి భారతీయ వ్యోమగాములను పంపేందుకు



## మెడికల్ కాలేజీలపై కూటమి ప్రభుత్వానికి క్లారిటీ లేదు: విడదల రజిని

గుంటూరు: వైఎస్‌జగన్ తన హయంలో ప్రజారోగ్యంపై ఎక్కువ దృష్టిపెట్టారని మాజీ మంత్రి విడదల రజిని చెప్పారు. గతంలో వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిన 17 మెడికల్ కాలేజీల ఏర్పాటు బాధ్యత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. ఈ విషయమై రజిని బుధవారం (సెప్టెంబర్18) మీడియాతో మాట్లాడారు. 'మెడికల్ కాలేజీల బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉంది. మెడికల్ కాలేజీలపై ప్రభుత్వానికి క్లారిటీ లేదు. రాష్ట్రం విడిపోయిన తర్వాత సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులన్నీ హైదరాబాద్‌లోనే ఉండిపోయాయి. దీంతో సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రులు ఏపీలోనూ ఉండాలనే

2లో


# హరియాణా ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసిన ఖర్గే

- మహిళలకు ప్రతి నెల రూ.2,000 ఆర్థికసాయం
- రూ. 500కే గ్యాస్ సిలిండర్
- దివ్యాంగులు, వితంతువులు, వయో వృద్ధులకు రూ.6,000 పెన్షన్
- పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ



న్యూఢిల్లీ: హరియాణా శాసనసభ ఎన్నికలు సమీపిస్తుండటంతో కాంగ్రెస్ పార్టీ బుధవారం తమ హామీల చిట్టీని బహిర్గతం చేసింది. తాము అధికారంలోకి వస్తే ప్రజల సంక్షేమం కోసం ఏం చేస్తామనే విషయాన్ని మేనిఫెస్టోలో వివరించింది. పేద, మధ్య తరగతి ప్రజలు, మహిళలు, రైతులకు వరాలు కురిపించింది. మహిళలకు ప్రతి నెల రూ.2,000 ఆర్థికసాయం, రూ.500కే గ్యాస్ సిలిండర్ సహా పలు వర్గాలపై వరాల జల్లు కురిపించింది. ఏడు కీలకమైన హామీలు ఇచ్చింది. ఈ మేరకు మంగళవారం ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, హరియాణ మాజీ ముఖ్యమంత్రి భూపేందర్ సింగ్ హుడా, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ భాన్‌ల సమక్షంలో

2లో




## పరిశ్రమలకు విద్యుత్ చార్జీల 'హైటెన్షన్'!

- హెచ్‌టీ కేటగిరీలో పెరగనున్న విద్యుత్ చార్జీలు, ఫిక్స్‌డ్ చార్జీలు
- 11 కేవీ కనెక్షన్ల చార్జీలకు సమానంగా 33/132/ఆపై కనెక్షన్ల చార్జీల పెంపు

# జమిలి ఎన్నికలకు క్యాబినెట్ ఓకే

- కోవింద్ కమిటీ నివేదికకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం
- 100 రోజుల వ్యవధిలో రెండు దఫాల్లో ఎన్నికలు
- తొలుత లోక్‌సభ, అసెంబ్లీలకు రెండోదశలో స్థానిక సంస్థలకు
- వచ్చే పార్లమెంటు సమావేశాల్లో బిల్లు పెట్టే అవకాశం



2లో

హైదరాబాద్: దేశంలో జమిలి ఎన్నికలకు (ఏకకాల ఎన్నికలకు) ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర క్యాబినెట్ బుధవారం ఆమో దం తెలిపింది. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికల నిర్వహణకు సంబంధించి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కమిటీ రూపొందించిన నివేదికను ఈ మేరకు ఆమోదించింది. వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టే అవకాశాలున్నట్టు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తులు, హైకోర్టు మాజీ న్యాయమూర్తులు, మాజీ ఎన్నికల ప్రధాన కమిషనర్లు సహా 32 పార్టీలు జమిలి ఎన్నికలను సమర్థించినట్టు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా నేతృత్వంలోని ప్యానెల్ వెల్లడించింది. ప్రస్తుత ఎన్డీఏ సర్కారు హయాంలోనే జమిలి ఎన్నికలు నిర్వహిస్తామని అమిత్ షా ఇటీవల స్పష్టంచేశారు. స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలోనూ ప్రధాని మోదీ జమిలి గురించి ప్రస్తావించారు.

# జమిలి ఎన్నికలకు క్యాబినెట్ ఓకే

(మొదటి పేజీ తరువాయి)

ఈ నేపథ్యంలో ఎన్డీఏ 3.0 సర్కారులోనే జమిలి ఎన్నికలు అమల్లోకి రావొచ్చని రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది.కోవింద్ కమిటీ సిఫారసులు ఏమిటంటే?జమిలి ఎన్నికలకు 80 శాతం మంది సానుకూలంగా ఉన్నట్టు మా సర్వేలో స్పష్టమైంది. దీంతో దేశంలో ఏకకాల ఎన్నికలను ప్రతిపాదిస్తున్నాం. 1951-1967 మధ్య దేశవ్యాప్తంగా జమిలి ఎన్నికలు జరిగాయి. ఐదేండ్లలో లోక్‌సభకు, అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని 1999లో లా కమిషన్ తన 170వ నివేదికలో సిఫారసు చేసింది.జమిలి ఎన్నికలను రెండు దఫాల్లో ఒకేసారి నిర్వహించాలని 2015లో పార్లమెంటరీ కమిటీ తన 79వ నివేదికలో సిఫారసు చేసింది.పై విషయాలను క్రోడీకరించి.. జమిలి ఎన్నికలను రెండు దఫాల్లో 100 రోజుల ఎడంతో నిర్వహించాలని సిఫారసు చేస్తున్నాం. తొలిదఫాలో లోక్‌సభతో పాటు అన్నిరాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు నిర్వహించాలి.సాధారణ ఎన్నికలు ముగిసిన 100 రోజుల్లోగా పంచాయతీ, మునిసిపాలిటీ వంటి స్థానిక సంస్థల ఎన్నికలను రెండో దఫాలో నిర్వహించాలి.పై అన్ని ఎన్నికలకు కామన్ ఎలక్టోరల్ రోల్‌ను అనుసరించాలి. ఏయే దేశాల్లో ఏక కాల ఎన్నికలు ప్రపంచంలోని 194 దేశాల్లో ప్రస్తుతం పది దేశాల్లో మాత్రమే జమిలి ఎన్నికల విధానం అమల్లో ఉన్నది. అయితే, ఈ అన్ని దేశాల జనాభా.. భారత దేశ జనాభాలో 34 శాతం కూడా లేదు. జమిలి ఎన్నికలు నిర్వహిస్తున్న చాలా వరకు దేశాల్లో అధ్యక్ష తరహా పాలన కొనసాగుతుండటం గమనార్హం.ప్రపంచవ్యాప్తంగా జమిలి ఎన్నికల నిర్వహణ ఇలా..

50వ దశకంలో జమిలి ఎన్నికలు నిర్వహించిన దేశాలు- 60ప్రస్తుతం జమిలి ఎన్నికలు కొనసాగుతున్న దేశాలు 10. ( స్వీడన్, ఇండోనేషియా, దక్షిణాఫ్రికా, జర్మ నీ, స్పెయిన్, హంగరీ, బెల్జియం, స్లొవేనియా,అల్బేనియా, పోలండ్) సిఫారసులు ఇప్పటివి కాదు! జమిలి ఎన్నికల నిర్వహణపై సిఫారసులు, కమిటీల ఏర్పాటు ఈనాటిది కాదు. 1983లో నాటి ఎన్నికల సంఘం చట్టసభలకు ఒకేసారి ఎన్నికలు జరుపాలని ప్రతిపాదించింది. 1999లో లా కమిషన్ ఇదే సూచన చేసింది. 2015లో పార్లమెంటరీ కమిటీ జమిలి ఎన్నికలకు సానుకూలత వ్యక్తం చేసింది. జమిలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి 2016 తర్వాత కూడా పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ, లా కమిషన్, నీతిఆయోగ్ పలు కమిటీలుగా ఏర్పడి 'ఒకే దేశం-ఒకే ఎన్నికల'కు అనుకూలంగా నివేదికలు ఇచ్చాయి. ప్రస్తుతం కేంద్రం నిర్ణయించిన కోవింద్ కమిటీ నాలుగవది.

## మెడికల్ కాలేజీలపై కూటమి ప్రభుత్వానికి క్లారిటీ లేదు: విడదల రజిని

ఆలోచనలతో వైఎస్‌జగన్ మెడికల్ 17 మెడికల్ కాలేజీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. రెండో దశలో ప్రారంభించాల్సిన అయిదు మెడికల్ కాలేజీల పరిస్థితేంటి'అని విడదల రజని ప్రశ్నించారు.

**విడదల రజని ప్రెస్‌మీట్ ముఖ్యాంశాలు..**

కొత్త మెడికల్ కాలేజీలపై కూటమి ప్రభుత్వం కన్ఫ్యూజన్ క్రియేట్ చేస్తుంది

ఏపిలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందాలన్న ఉద్దేశంతోనే వైఎస్ జగన్ ప్రభుత్వం మెడికల్ కాలేజీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. కాలేజీ ఆస్పత్రులతో పేదలకు మెరుగైన, ఉచిత వైద్యసేవలు అందించవచ్చని వైఎస్‌జగన్ భావించారుమెడికల్ కాలేజ్ ఒక్క రాత్రిలో నిర్మాణం కాదువందేళ్ళలో కేవలం 11 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మాత్రమే ఉన్నాయికేవలం ఐదేళ్ళలో వైఎస్‌జగన్ ఐదు మెడికల్ కాలేజ్ ప్రారంభించి మరో ఐదు కాలేజీల నిర్మాణం ప్రారంభించారుఈ ఏడాది ఐదు మెడికల్ కాలేజీలు అందుబాటులోకి రావాల్సి ఉంది.కూటమి ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలి.దేశ చరిత్రలో ఏ రాష్ట్రం కూడా చేయని దుస్సాహసం కూటమి ప్రభుత్వం చేసిందిపులివెందుల కాలేజీకి సీట్ల కేటాయింపు వద్దని ప్రభుత్వం లేఖ రాసిందిపులివెందుల మీద ద్వేషం, రాజకీయ కక్షతోనే ప్రభుత్వం లేఖ రాసింది.వైఎస్‌జగన్ మీద కక్షతోనే విద్యార్థుల జీవితాలను బలి చేస్తున్నారుమూడో ఫేజ్‌లో రావాల్సిన ఏడు మెడికల్ కాలేజీల విషయంలో ప్రభుత్వం ఎటువంటి స్పష్టత ఇవ్వడం లేదుప్రయివేట్‌పబ్లిక్ పార్టనర్ షిప్ లో నిర్వహించేందుకు సిద్ధమయ్యారు.ప్రయివేటు వ్యక్తులకు బదలాయిస్తూ స్కామ్‌కు తెర తీస్తున్నారు. ఫీజుల జీవోలను రద్దు చేస్తామని ఎన్నికల ముందు చెప్పి ఈ రోజు అదే జీవో పేరుతో ఫీజులు కొనసాగిస్తున్నారు.

## హరియాణా ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసిన ఖర్గే

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే 53 పేజీల మేనిఫెస్టోను విడుదల చేశారు.

ఏడు గ్యారంటీలు ఇవే మహిళా సాధికారత: 18 నుంచి 60 ఏళ్ల వయసున్న మహిళలకు నెలకు రూ.2,00 చొప్పున ఆర్థికసాయం. రూ.500కే గ్యాస్ సిలిండర్ సామాజిక భద్రత: వృద్ధులు, దివ్యాంగులు, వితంతులకు రూ.6,000 పెన్షన్ ? యువతకు: రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ? ఉచితాలు: రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం, 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్

**పేదలకు:** ప్రతి పేద కుటుంబానికి 100 గజాల స్థలంలో ఇల్లు. ఇందులో రూ.3.5 లక్షల ఖర్చుతో రెండు గదుల ఇళ్లు

**రైతులకు:** పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత

వెనుకబడిన వర్గాలకు: కులగణన చేసి వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి తగు చర్యలు తీసుకోవడం. క్రిమిలేయర్ పరిమితిని రూ.10లక్షలకు పెంపు

**గెలిచాకే సీఎం అభ్యర్థి ఖరారు: ఖర్గే**

హరియాణలో ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ఇచ్చిన ఏడు హామీలను అమలు చేస్తామని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. యువతకు ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యంగా రెండు లక్షల ఉద్యోగాలను భర్తీచేస్తామన్నారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని చెప్పారు "దాదాపు 35 లక్షల ఉద్యోగాలను కేంద్ర ప్రభుత్వం భర్తీ చేయకుండా నిలిపివేసింది. బీజేపీ డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఒక ఇంజన్ ముందుకు తీసుకెళ్తుంటే మరో ఇంజన్ వెనక్కి లాగుతోంది. మేం మేనిఫెస్టోలో చెప్పిన ఏడు ప్రధాన వాగ్దానాలను అధికారంలోకి రాగానే నెరవేరుస్తాం. తొమ్మిదిన్నరేళ్లలో రాష్ట్రానికి బీజేపీ చేసిన నష్టాన్ని సరిదిద్దటంతోపాటు రాష్ట్రంలో వృద్ధి పథంలో పరుగులు పెట్టించేందుకు 'అభివృద్ధి ఎక్స్‌ప్రెస్ ఇంజన్'జత చేస్తాం"అని ఖర్గే వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో ఘన విజయం సాధించాకే ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటిస్తామని ఖర్గే స్పష్టంచేశారు. మేనిఫెస్టో విడుదల సందర్భంగా హరియాణా మాజీ ముఖ్యమంత్రి భూపేందర్ హుడా సైతం మాట్లాడారు. "నాటి ప్రధాని, దివంగత ఇందిరాగాంధీ హయాంలో 1966లో మా రాష్ట్రం ఏర్పాటైంది. నాటి నుంచి 2014 వరకు రాష్ట్రం అభివృద్ధి చెందింది.

# తెలంగాణ వడ్డించిన విస్తరి

(మొదటి పేజీ తరువాయి)

ఎంఎస్‌ఎంఈలో పెట్టుబడులు రాబడుతూ సంపద పెంచడంతోపాటు దళితులు, గిరిజనులు, మహిళలను ప్రోత్సహించే వాతా వరణం సృష్టిస్తాం. భేషజాలకు పోకుండా గత ప్రభుత్వం చేసిన మంచి పనులు కొనసాగిస్తూ.. నష్టం చేసే విధానాలను తొలగిస్తాం. పారిశ్రామిక అభివృద్ధితోనే తెలంగాణ ఆర్థికంగా బలోపేతం అవుతుంది.." అని సీఎం రేవంత్ చెప్పారు. వ్యవసాయ రంగంపై ఎక్కువ మంది ఆధారపడటంతో రైతులకు ప్రభుత్వపరంగా ఎన్ని విధాలుగా సాయం అందించినా వారి పరిస్థితి మెరుగుపడటం లేదని పేర్కొన్నారు. వ్యవసాయ కుటుంబాలు ఉద్యోగ, ఉపాధి కల్పన, వ్యాపార రంగాల్లోనూ ఎదగాలన్నారు. గతంలో కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ఎకరం అమ్మితే తెలంగాణలో పది ఎకరాలు కొనే పరిస్థితి ఉండేదని.. తెలంగాణ యువత ఐటీ రంగంలో అడుగుపెట్టి సిలికాన్ వ్యాలీని శాసించే స్థాయికి ఎదగడంతో ఇప్పుడు పరిస్థితి తారుమారైందని, ఇక్కడ ఎకరా అమ్మితే ఆంధ్రాలో వంద ఎకరాలు కొనొచ్చని వ్యాఖ్యానించారు.

**స్కిల్ యూనివర్సిటీకి విరాళాలు సేకరిస్తాం**

నైపుణ్య శిక్షణ కోసం ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ నిర్వహణకోసం యూనివర్సిటీ చైర్మన్ ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో రూ.300 కోట్ల నుంచి రూ. 500 కోట్ల కార్పస్ ఫండ్ సేకరిస్తామని సీఎం రేవంత్ చెప్పారు. భూములు కోల్పోయే వారిని అభివృద్ధిలో భాగస్వాములను చేస్తామన్నారు. అమెరికాలో హడ్సన్, లండన్‌లోని థేమ్స్ తరహాలో మూసీ నదిని అద్భుతంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. రాష్ట్రంలో 65 లక్షల మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.లక్ష కోట్లను సున్నా వడ్డీపై రుణాలుగా ఇస్తామని ప్రకటించారు. శిల్పారామంలో మహిళా ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం మూడు ఎకరాలు కేటాయిస్తున్నామని చెప్పారు.

కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలతోనే రాష్ట్రంలో ఎంఎస్‌ఎంఈ రంగం వేళ్లూనుకుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. దేశవ్యాప్తంగా ఎంఎస్‌ఎంఈలు మూతపడుతున్నా తెలంగాణలో ఆ రేటు తక్కువగా ఉందని పేర్కొన్నారు. చిన్న పరిశ్రమల టేకోవర్ల సమస్య కూడా తక్కువగా ఉంటోందని తెలిపారు. తాము ఎంఎస్‌ఎంఈ పాలసీ ద్వారా సామాజిక న్యాయానికి పునాదులు వేశామని... గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన రూ.2వేల కోట్ల సబ్సిడీని ఎంఎస్‌ఎంఈలకు విడతల వారీగా చెల్లిస్తామని ప్రకటించారు. అంతర్జాతీయ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఎంఎస్‌ఎంఈలను తీర్చిదిద్దే లక్ష్యంతో కొత్త విధానం తెస్తున్నామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. ఎంఎస్‌ఎంఈలను గ్రోత్ సెంటర్లుగా మారుస్తామన్నారు. అన్ని జిల్లాల్లో ఎంఎస్‌ఎంఈలు, పారిశ్రామిక పార్కులు, స్టార్టప్‌ల కోసం ప్రత్యేక పార్కులు ఏర్పాటు చేసి... మహిళలకు 5శాతం, ఎస్సీ, ఎస్టీ ఎంట్రప్రెన్యూర్లకు 15శాతం రిజర్వు చేస్తామని ప్రకటించారు. 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మహిళలను ప్రోత్సహిస్తూ 'ఫ్లాట్ ఫ్యాక్టరీలు', ఎస్‌ఎంఎస్‌ఈ క్లస్టర్లలో పది చోట్ల కామన్ ఫెసిలిటీ సెంటర్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎంఎస్‌ఎంఈలకు సులభంగా ఆర్థికసాయం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. రూ.100 కోట్లతో యంత్రాల ఆధునీకరణకు నిధి ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎంఎస్‌ఎంఈల ఉత్పత్తుల కొనుగోలు కోసం 'ప్రొక్యూర్‌మెంట్ పాలసీ', బహుళ జాతి కంపెనీలతో భాగస్వామ్యాలు, పాలసీ అమలు కోసం టాస్క్‌ఫోర్స్, లీజు పాలసీ వంటివాటిని కొత్త విధానంలో పొందుపర్చామని వెల్లడించారు. కేంద్ర చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్‌ఎంఈ) శాఖ ప్రపంచ బ్యాంకు సహకారంతో దేశంలో ఎంఎస్‌ఎంఈల పనితీరును మెరుగుపర్చడం, వేగవంతం చేయడం కోసం పథకాన్ని అమలు చేస్తోంది. కరోనా సమయంలో దెబ్బతిన్న ఎంఎస్‌ఎంఈలు తిరిగి కోలుకునేందుకు ఉద్దేశించిన ఈ పథకంలో భాగంగా.. రాష్ట్రంలో స్టేట్ ప్రాజెక్టు ఇంప్లిమెంటేషన్ యూనిట్ ఏర్పాటు కోసం బుధవారం ఎంఓయూ కుదుర్చుకున్నారు.

# పరిశ్రమలకు విద్యుత్ చార్జీల 'హైటెన్షన్'!

హైదరాబాద్: రాష్ట్రంలో హైటెన్షన్ (హెచ్‌టీ) కేటగిరీ వినియోగదారులకు విద్యుత్ బిల్లులు షాక్ కొట్టనున్నాయి. విద్యుత్ చార్జీలతోపాటు ఫిక్స్‌డ్ చార్జీలు కూడా పెరగబోతున్నాయి. లోటెన్షన్ (ఎల్టీ) కేటగిరీలో కూడా నెలకు 300 యూనిట్లకుపైగా వినియోగించేవారికీ ఫిక్స్‌డ్ చార్జీ (డిమాండ్ చార్జీ)లు వాతపెట్టబోతున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024%-%25)లో రాష్ట్రంలో రూ.1,200 కోట్ల మేర విద్యుత్ చార్జీల పెంపునకు అనుమతి కోరుతూ.. దక్షిణ/ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు (టీజీఎస్పీడీసీఎల్/టీజీఎన్పీడీసీఎల్) బుధవారంరాత్రి రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) అనుమతి కోరాయి. ఈ మేరకు వార్షిక ఆదాయ అవసరాల నివేదిక, కొత్త టారిఫ్ ప్రతిపాదనలను సమర్పించాయి. హెచ్‌టీ కేటగిరీకి చార్జీల పెంపుతో రూ.700 కోట్లు, ఫిక్స్‌డ్ చార్జీల పెంపుతో రూ.100 కోట్లు కలిపి రూ.800 కోట్లు భారం పడనుంది. మరో రూ.400 కోట్లను ఎల్టీ వినియోగదారులకు ఫిక్స్‌డ్ చార్జీల పెంపు ద్వారా రాబట్టుకుంటామని డిస్కంలు ప్రతిపాదనల్లో పేర్కొన్నారు. దీనిపై ఈఆర్సీ త్వరలో బహిరంగ విచారణ, ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించి కొత్త టారిఫ్ ఉత్తర్వులను జారీ చేస్తుంది. నవంబర్ 1 నుంచి పెరిగిన చార్జీలు అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. హెచ్‌టీలో ఏకరూప చార్జీలతో.. ప్రస్తుతం హైటెన్షన్ (హెచ్‌టీ) కేటగిరీలో 11 కేవీ, 33 కేవీ, 132 కేవీ/ఆపై సామర్థ్యం పేరిట మూడు ఉప కేటగిరీల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. మూడింటికి వేర్వేరు చార్జీలను విధిస్తున్నారు. ఇందులో 132 కేవీ చార్జీలు తక్కువగా, 33 కేవీ చార్జీలు కొంత తక్కువగా ఉండగా.. వీటికంటే 11 కేవీ చార్జీలు ఎక్కువగా ఇకపై అన్నింటికీ 11 కేవీతో సమానంగా.. ఎక్కువ చార్జీలను వసూలు చేయనున్నారు. అంటే 33కేవీ చార్జీలు ఒక్కో యూనిట్‌పై 50పైసల చొప్పున, 132కేవీ/ఆపై కనెక్షన్ల చార్జీలు రూపాయి చొప్పున పెరగనున్నాయి. హెచ్‌టీ కేటగిరీలోకి సాధారణ పరిశ్రమలు, లైట్స్ అండ్ ఫ్యాన్స్, కోళ్ల ఫారాలు, సీజనల్ పరిశ్రమలు, ఫెర్రో అల్లాయ్ యూనిట్లు, ఇతరులు, విమానాశ్రయాలు, రైల్వేస్టేషన్లు, బస్ స్టేషన్లు, తాత్కాలిక సరఫరా వంటి వినియోగదారులు వస్తారు. ఎల్టీ కేటగిరీలోని గృహ కనెక్షన్లకు లోడ్ సామర్థ్యం (కాంట్రాక్టెడ్ లోడ్) ఆధారంగా ప్రతి కిలోవాట్ (కేడబ్ల్యూ)కు రూ.10 చొప్పున ప్రస్తుతం ఫిక్స్‌డ్ చార్జీలను విధిస్తున్నారు.

# చంద్రయాన్-4కు గ్రీన్‌సిగ్నల్



అవసరమైన సాంకేతికతల అభివృద్ధి, ప్రదర్శన కోసం చేపట్టనున్న 'చంద్రయాన్-4' మిషన్‌కు కేంద్ర మంత్రివర్గం బుధవారం ఆమోదం తెలిపింది. ఇందుకు రూ.2,104.06 కోట్లు కేటాయించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో సమావేశమైన మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నిర్ణయాలను కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. శుక్రగ్రహాన్ని అధ్యయనం చేయడం కోసం దాని కక్ష్యలోకి వ్యోమనౌకను పంపించేందుకు చేపట్టనున్న 'వీనస్ ఆర్బిటర్ మిషన్'(శుక్రయాన్-1)కు రూ.1,236 కోట్లు కేటాయించింది. పాక్షిక పునర్వినియోగానికి అవకాశం ఉండే నెక్స్ట్ జెనరేషన్ లాంచ్ వెహికిల్(ఎన్జీఎల్వీ)కి సైతం క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 2035 నాటికి భారతీయ అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనే లక్ష్యంలో భాగంగా కీలకమైన ఎన్జీఎల్వీతో పాటు మూడు డెవలప్‌మెంటల్ విమానాలు, ఇతర అవసరమైన సాంకేతికత అభివృద్ధి కోసం రూ.8,240 కోట్లు కేటాయించింది.

**గిరిజనుల కోసం కొత్త పథకం**

దేశవ్యాప్తంగా గిరిజనుల సామాజిక, ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చేందుకు గానూ రూ.79,156 కోట్ల వ్యయంతో ప్రధానమంత్రి జనజాతీయ ఉన్నత్ గ్రామ అభియాన్ పథకం అమలు చేసేందుకు మంత్రివర్గం ఆమోదించింది. యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్, ఎక్స్‌టెండెడ్ రియాలిటీ(ఏవీజీసీ-ఎక్స్ఆర్) కోసం నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్(ఎన్‌సీఓఈ)ను ఏర్పాటు చేయడానికి ఆమోదం తెలిపింది. 2024-25 రబీ సీజన్‌కు ఫాస్ఫాటిక్, పొటాస్సిక్(పీ అండ్ కే) ఎరువుల సబ్సిడీగా రూ.24,474.53 కోట్లు కేటాయించేందుకు ఆమోదం తెలిపింది. రైతుల పంటలకు మెరుగైన ధరలు అందేలా చూసేందుకు, నిత్యావసరాల ధరలు స్థిరంగా ఉంచేందుకు రూ.35,000 కోట్ల వ్యయంతో పీఎం-ఆశా పథకాన్ని 2025-26 వరకు కొనసాగించాలని నిర్ణయించింది. జీవసాంకేతిక విజ్ఞానంలో అధునాతన పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహించేందుకు రూ.9,197 కోట్ల వ్యయంతో బయోటెక్నాలజీ రిసెర్చ్ ఇన్నొవేషన్ అండ్ ఆంత్రప్రెన్యూర్‌షిప్ డెవెలప్‌మెంట్(బయో-రైడ్) పథకాన్ని ప్రారంభించాలని మంత్రివర్గం నిర్ణయించింది.

**చంద్రయాన్-4 లక్ష్యమేంటి?**

చంద్రయాన్-3 విజయంతో ఉత్సాహంగా ఉన్న ఇస్రో 2040 నాటికి చంద్రుడి పైకి భారతీయ వ్యోమగాములను పంపి, సురక్షితంగా తిరిగి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నది. ఇందుకు అవసరమైన సాంకేతికతలను దేశీయంగానే అభివృద్ధి చేసి, ప్రదర్శించడమే చంద్రయాన్-4 మిషన్ లక్ష్యం. 36 నెలల కాలంలో ఈ మిషన్‌ను పూర్తి చేయాలని ఇస్రో భావిస్తున్నది. ఇందులో భాగంగా ఇస్రో స్వయంగా వ్యోమనౌకను అభివృద్ధి చేసి, ప్రయోగించనున్నది. ఇప్పటికే చంద్రయాన్-3 ద్వారా చంద్రుడిపై సురక్షితంగా ల్యాండ్ అవగలిగే సాంకేతికతను ప్రదర్శించామని, చంద్రయాన్-4 ద్వారా వ్యోమగాములను సురక్షితంగా తిరిగి తీసుకురావడం కీలక లక్ష్యమని ఇస్రో చైర్మన్ సోమ్‌నాథ్ తెలిపారు.

**శుక్రగ్రహ అన్వేషణకు శుక్రయాన్-1**

భూమికి అతి సమీపంలో ఉండే గ్రహమైన శుక్రుడిపై అన్వేషణ కోసం ఇస్రో శుక్రయాన్-1(వీనస్ ఆర్బిటర్ మిషన్) చేపట్టనుంది. శుక్రగ్రహం సైతం భూమి లాగానే ఏర్పడిందని భావిస్తున్న శాస్త్రవేత్తలకు, ఈ గ్రహంపై భూమికి భిన్నంగా 450 డిగ్రీల సెల్సియస్‌కు పైగా ఉష్ణోగ్రతలు ఎలా నమోదవుతున్నాయో అంతుచిక్కడం లేదు. ఈ నేపథ్యంలో వ్యోమనౌకను శుక్రగ్రహ కక్ష్యలోకి పంపించి, ఈ గ్రహం ఉపరితలం, క్లిష్టమైన వాతావరణ పరిస్థితులపై అధ్యయనం చేయడమే శుక్రయాన్-1 లక్ష్యం. 2028 మార్చిలో ఈ ప్రయోగం చేపట్టాలని ఇస్రో భావిస్తున్నది.

## అప్పులే చెబుతారా..? అభివృద్ధి లేదా..?

ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మెదక్‌లో విలేకరులతో ఆయన మాట్లాడారు. 16వ ఆర్థిక సంఘం ముందు మళ్లీ అవే అబద్ధాలను వల్లెవేయడం సిగ్గు చేటన్నారు. రాష్ట్రం దివాలా తీసిందని, ఆర్థిక సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నట్లు స్వయంగా ముఖ్యమంత్రి పదే పదే మాట్లాడటం రాష్ట్ర భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేయడమేనని పేర్కొన్నారు. రూ.6.85 లక్షల కోట్ల అప్పుందనే తప్పుడు ప్రచారాన్ని ఇంకెన్ని రోజులు చేస్తారని హరీశ్ ప్రశ్నించారు. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి, మూలధన పెట్టుబడి, సంక్షేమాల కోసం నెట్‌గా చేసిన అప్పు రూ.4,26,499 కోట్లు మాత్రమేనని అసెంబ్లీ వేదికగా ఆన్ రికార్డ్ వివరించానని తెలిపారు. తెచ్చిన అప్పులను మూలధనంగా మార్చి, ఎన్ని ఆస్తులు, ఎంత సంపద సృష్టించామో లెక్కలతో సహా చెప్పామన్నారు. తొమ్మిదేళ్లలో తెలంగాణ దేశంలోనే తలసరి ఆదాయంలో అగ్రస్థానంలో నిలిచిన విషయాన్ని ఎందుకు చెప్పడం లేదని హరీశ్ ప్రశ్నించారు.'రాష్ట్రం దివాలా తీసిందన్న మీ మాటలు విని పెట్టుబడులు పెట్టడానికి ఎవరైనా వస్తారా? రాజకీయ కక్షల కోసం రాష్ట్ర భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తారా? భావి తరాలకు శిక్ష వేస్తారా?'అని హరీశ్‌రావు నిలదీశారు. రాష్ట్ర ప్రతిష్టను కాపాడటం అంటే విదేశాలకు వెళ్లి ఇక్కడి డొల్ల కంపెనీల్లో బోగస్ పెట్టుబడులు పెట్టినంత సులువు కాదని ఎద్దేవా చేశారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఎప్పుడూ అగ్రస్థానంలో ఉండే తెలంగాణ, మీ పాలనలో టాప్ పది స్థానంలో కూడా స్థానం దక్కించుకోలేకపోయిందని మండిపడ్డారు.



# ఎస్ ఎఫ్ డీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్వర్యంలో ప్లాస్టిక్ ఫ్రీ క్యాంపస్ , స్వచ్ఛభారత్ అభియాన్

**చేవెళ్ల , సెప్టెంబర్ 18 ( డైలీ రిపోర్ట్):** అఖిలభారతి విద్యార్థి పరిషత్ ఏబీవీపీ స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్ SFD ఆధ్వర్యంలో చేవెళ్ల డిగ్రీ కళాశాలలో నేడు ప్లాస్టిక్ ఫ్రీ క్యాంపస్, స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేవెళ్ల నగర కార్యదర్శి మహిపాల్ మాట్లాడుతూ నేటి సమాజంలో ప్లాస్టిక్ వినియోగం చాలా స్థాయిలో పెరిగిపోయింది ఆ ప్లాస్టిక్ వలన ఈ భూ ప్రపంచానికి విపరీతమైనటువంటి నష్టం చేకూరే పరిస్థితిలో ఉందని అన్నారు మనం వినియోగించినటువంటి ప్లాస్టిక్ ఇతర కారణాల ద్వారా నదుల్లోకి నదుల నుండి సముద్రాల్లోనికి చేరుతుంది అని దాని ద్వారా నీటి కాలుష్యం మరియు నీటిలో జీవించేటటువంటి జీవులకు ఇబ్బందికరంగా కూడా మారుతుందని అన్నారు. ఈ ప్లాస్టిక్ భూమిలో కలిసిపోవడానికి 200 సంవత్సరాలు పట్టినా కూడా భూమిలో కలవదని అన్నారు .కావున ఎస్ ఎఫ్ డి ద్వారా ఈ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని అన్నారు. ప్లాస్టిక్ వినియోగం ఎస్ ఎఫ్ డి ఆధ్వర్యంలో ప్లాస్టిక్ ఫ్రీ క్యాంపస్ అభియాన్ తీసుకొని యూనివర్సిటీలో మరియు కళాశాలలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు .కళాశాలలో వినియోగించేటటువంటి వాటర్ బాటిల్స్ ఇతర ఇతర కవర్లు వాటిని అక్కడ ఇక్కడ పారవేయకుండా డస్ట్ బిన్ లోనే వెయ్యాలి దీని ద్వారా వాటిని కాల్చివేయడం లేదా రీసైకిలింగ్ చేయడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్, శివ, నితీష్, ప్రణయ్, హరీష్, అఖిల , ప్రవళిక , సంధ్య, శిరీష, సలోని, అమూల్య, భానుశ్రీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





# శంకర్‌పల్లి RTC బస్సు ఢీకొని వ్యక్తి మృతి

శంకర్పల్లి సెప్టెంబర్ 18: (డ్రైలీ రిపోర్ట్): RTC బస్సు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన శంకర్‌పల్లి PS పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు మున్సిపల్ పరిధి బుల్కాపూర్ వార్డు శివారులో గుర్తు తెలియని వ్యక్తి రోడ్డు దాటుతుండగా HYD నుండి శంకర్‌పల్లి వైపు వెళ్లే RTC బస్సు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు పేర్కొన్నారు.



చేవెళ్ల రచ్చబండ వినాయక లడ్డూ ప్రసాదాన్ని రూ.16,03,000 (16 లక్షల 3 వేలు) లకు దక్కించుకున్న చేవెళ్ల PACS ఛైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి దంపతులు...!!!

వినాయక శోభ యాత్ర కు సహకరిస్తున్న స్థానిక పోలీసులను సన్మానించిన చేవెళ్ల గ్రామస్తులు....!!!

18 సెప్టెంబర్ ( డైలీ రిపోర్ట్ )

# యువ గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద మరియు పూజ కార్యక్రమం ఘనంగా చేయడం జరిగింది



శంకర్పల్లి సెప్టెంబర్ 18:(డైలీ రిపోర్ట్): శంకర్పల్లి మున్సిపల్ లోని 15 వాడు కు చెందిన సాయి కాలనీ చెందిన యువ గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం ఘనంగా చేయడం జరిగింది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు తీసుకోవడం జరిగింది పూజలు చేసిన దంపతులు లక్ష్మీ రాజేశ్వర్ గౌడ్ దంపతులు పూజలు చేసి ప్రజలకు అంతా మంచి జరగాలని వర్షాలు మంచి గా పడాలని పంటలు మంచిగా పండాలని ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోడం జరిగింది ఈ కార్యక్రమంలో శంకర్పల్లి సిఐ రావడం జరిగింది సిఐ మాట్లాడుతూ ప్రజలు ఎప్పుడు ఇలాగే ఐక్యమత్యంతో ఉండాలని ప్రజలు భక్తిశ్రద్ధలతో ఉండాలని యువకులు మంచిగ చదువుకొని ప్రయోజకులు కావాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు కార్యక్రమంలో యువ గణేష్ అసోసియేషన్ సభ్యులు సూర్యనారాయణ పరమేశ్వర్ రఘునందన్ రెడ్డి రాజేశ్వర్ గౌడ్ బిక్షపతి ప్రమోద్ తమ్మి శంకర్ బాల్ పంతులు జంగారెడ్డి సంజీవ జగన్ రవీందర్ యువకులు కాలనీవాసులు పాల్గొన్నారు

# గణేష్ నగర్ వినాయకుడి మండపంలో రాకంచెర్ల భజన కీర్తనలు...



శంకర్‌పల్లి: సెప్టెంబర్ 18: (డ్రైలీ రిపోర్ట్): శంకర్‌పల్లి మున్సిపల్ లోని రెండో వార్డు గణేష్ నగర్ వినాయక మండపం వద్ద రాకంచెర్ల వారిచే ప్రత్యేక పూజ, భజన కార్యక్రమం నిర్వహించారు. భజన కార్యక్రమంలో పాల్గొన్న వారికి స్థానిక కౌన్సిలర్ సంధ్యారాణి అశోక్ కుమార్ శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో చైతన్య యువజన సభ్యులు, కాలనీ వాసులు, మహిళలు పాల్గొన్నారు.



# పోషకాహారంతో తల్లి బిడ్డ క్షేమం : మేయర్ పారిజాత నర్సింహారెడ్డి




**బాలాపూర్, సెప్టెంబర్ 18 (డైలీ రిపోర్ట్) :** బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బాలాపూర్ లో అంగన్వాడీ హయత్ నగర్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషణ అభియాన్ (పోషణ మాసం) కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. ఈ కార్యక్రమంలో మేయర్ మాట్లాడుతూ పోషకాలు ఉన్న ఆహారపదార్థాలు తినడం వల్ల మాత్రమే తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని, ప్రెగ్నెసి తో ఉన్న వారు పోషకాహారాలు ఉన్న పదార్థాలు మాత్రమే తీసుకోవడం వల్ల పుట్టే పిల్లలకు పోషకాహారం లోపం లేకుండా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, సీడీపీవో రేణుక, ఎన్ఆర్హెచ్ఎం జిల్లా కో ఆర్డినేటర్ ఆశ్రీత, జిల్లా కో ఆర్డినేటర్ శ్రీనివాస్, సూపర్ వైసర్ అనిత, అంగన్వాడీ టీచర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 20 ఏళ్ల కల..

# కొత్త వ్యాపార రంగంలో అడుగుపెట్టిన హనీరోజ్

'వీరసింహారెడ్డి' సినిమాతో టాలీవుడ్‌లో బాగా పాపులర్ అయిన కేరళ ముద్దుగుమ్మ హనీరోజ్. ఆ సినిమా తర్వాత మరో ప్రాజెక్ట్‌లో కనిపించకపోయినా రోజూ సోషల్‌మీడియాలో సందడి చేస్తూనే ఉంటుంది. తన గ్లామర్ ఫోటోలతో పాటు లెక్కలేనన్ని షాపింగ్ మాల్ ప్రారంభోత్సవాల్లో పాల్గొంటూ అభిమానులకు దగ్గరగానే ఉంటుంది. సినిమాలు చేయకపోయిన స్టార్ హీరోయిన్‌లకు మించిన పాపులారిటీని సొంతం చేసుకుంది. ఇప్పటి వరకు సినిమాల్లో నటించిన హనీరోజ్.. త్వరలో నిర్మాతగా మారనుంది. 'హనీ రోజ్ వర్గీస్ ప్రొడక్షన్స్' పేరుతో నిర్మాణ సంస్థను ఏర్పాటు చేసింది. ఈ విషయాన్ని తాజాగా తన సోషల్‌మీడియా ద్వారా తెలిపింది. ఈ క్రమంలో తన సంస్థ లోగోను కూడా పంచుకుంది. 'హనీ రోజ్ వర్గీస్ ప్రొడక్షన్స్' లోగో పోస్టర్‌తో పాటు హనీరోజ్ ఇలా చెప్పుకొచ్చింది. ' సినిమా అనేది చాలా మందికి ఒక కల, ఒక విజన్, ఒక వెంచర్. అదొక ఫాంటసీ. అదొక జీవిత కోరిక. దాదాపు 20 ఏళ్లుగా సినిమాల్లో నును భాగం అయ్యాను. దీనిని నేను ఓ వరంలా భావిస్తున్నాను. నా యవ్వనం, జీవితం, చదువు, స్నేహం ఇలా అన్నింటిలో సినిమానే పెద్ద పాత్ర పోషించింది. కాబట్టి ఈ పరిశ్రమలో పెద్ద పాత్ర పోషించడం నా కర్తవ్యంగా భావిస్తున్నాను. నా పుట్టినరోజు సందర్భంగా గర్వంగా నా కొత్త వెంచర్ లోగోను లాంచ్ చేస్తున్నాను. 'హనీ రోజ్ వర్గీస్ ప్రొడక్షన్స్'. సినీ ప్రేమికుల నుంచి నాకు లభించిన ప్రేమే నాకు గొప్ప పాత్రలు వచ్చేలా చేసింది. నాపై మీరు చూపించిన ప్రేమ ఎప్పటికీ కొనసాగుతుందని ఆశిస్తున్నాను. నా ప్రయాణంలో నాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు చెప్తున్నా.' అని తెలిపింది. %ఎ=ఎ% ప్రొడక్షన్స్ ద్వారా నా కోరిక, ఆశ నెరవేరుతుందని భావిస్తున్నాను. టాలెంట్ ఉండి ఛాన్స్‌ల కోసం ఎదురుచూస్తున్న ప్రతిభావంతులకు ఇదొక వారధిలా నిలబడుతుంది. మా ప్రొడక్షన్ ద్వారా వచ్చే సినిమాలు ఇండస్ట్రీ కీర్తిని తీసుకొచ్చేలా ఉంటాయి. ఈ క్రమంలో అద్భుతమైన కథలను చెప్పాలనుకుంటున్నాము.' అని హనీ రోజ్ పేర్కొన్నారు.



# ఉద్వేగాల వసంత

మెగా హీరో సాయిదుర్గతేజ్ కథానాయకుడిగా రోహిత్ కెపి దర్శకత్వంలో ఓ ప్రతిష్టాత్మక పానిండియా సినిమా తెరకెక్కుతున్నది. కె.నిరంజన్‌రెడ్డి, చైతన్యరెడ్డి ఈ చిత్రానికి నిర్మాతలు. ఈ సినిమాలో హీరోయిన్ పాత్ర పేరు వసంత. కథలో చాలా కీలకమైన కేరక్టర్ అది.ఐశ్వర్యలక్ష్మి ఈ పాత్రను పోషిస్తున్నది. శుక్రవారం ఆమె పుట్టినరోజు. ఈ సందర్భంగా వసంతగా ఆమె కేరక్టర్‌ని పరిచయం చేస్తూ ఓ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో ఐశ్వర్యలక్ష్మి లుక్ భావోద్వేగపూరితంగా ఉంది. ప్రస్తుతం హైదరాబాద్ ఆర్‌ఎఫ్‌సీలో వేసి భారీ సెట్‌లో ఈ సినిమాకు సంబంధించిన చిత్రీకరణ జరుగుతున్నది. పీరియడ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో సాయిదుర్గతేజ్ పవర్‌ఫుల్ పాత్ర పోషిస్తున్నారని, సాయిదుర్గతేజ్ కెరీర్‌లోనే చిరస్థాయిగా నిలిచిపోయే సినిమా అవుతుందని మేకర్స్ చెబుతున్నారు.



# లైంగిక వేధింపులుంటే ఫిర్యాదు చేయండి: నాజర్

నటీమణులపై లైంగిక వేధింపుల వ్యవహారంలో కేరళ ప్రభుత్వం ఏర్పాటు చేసిన హేమా కమిటీ ప్రభావం ఇతర ఇండస్ట్రీల్లోనూ చర్చనీయాంశమైంది. దీంతో దక్షిణ భారత నటీనటుల సంఘం (నడిగర్ సంఘం) మహిళలపై లైంగిక వేధింపుల వ్యవహారంలో చర్యలు తీసుకోవడానికి సిద్ధమైంది. తాజాగా నడిగర్ సంఘం అధ్యక్షుడు నాజర్ మహిళల రక్షణ కోసం పలు వ్యాఖ్యలు చేశారు. విశాఖ కమిటీ సూచనల మేరకు నటీమణుల కోసం ఎస్ఐఏఏ%-%జీఎస్ఐసీసీ పేరుతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామన్నారు. దీనికి నటి రోహిణి అధ్యక్షురాలిగానూ, నటీమణులు సుహాసిని, ఖుష్బూ సభ్యులుగానూ వ్యవహరిస్తున్నారు. ఈ కమిటీకి ఒక న్యాయవాదిని కూడా నడిగర్ సంఘం నియమించింది. తమిళ చిత్రపరిశ్రమలో విశాఖ కమిటీ వేశామని, ఇప్పటికే కొన్ని సమస్యలను కూడా పరిష్కరించామని నాజర్ తెలిపారు. పరిశ్రమలోని మహిళలకు లైంగిక వేధింపులుంటే తమకు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. అలాంటి వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని, పరిష్కారాలు చూపుతామని నాజర్ అన్నారు.మహిళలపై లైంగిక వేధింపులు అన్ని రంగాల్లోనూ ఉన్నాయని నాజర్ గుర్తుచేశారు. అయితే, సినిమా ఇండస్ట్రీలోని వ్యక్తుల గురించి మాట్లాడేటప్పుడు మాత్రం చాలా కించపరిచే విధంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. చిత్ర పరిశ్రమకు చెందిన వారు ఎవరైనా సరే.. సమస్యలు ఉంటే తమను సంప్రదించవచ్చని ఆయన అన్నారు. మహిళల రక్షణకు నడిగర్ సంఘం అండగా ఉంటుందని తెలిపారు.

# ఒక సినిమాకు ఇన్ని స్టార్స్ ఇవ్వడం నేనేప్పుడు చూడలేదు: రానా



ఒక మంచి సినిమా వస్తే..దాన్ని మీడియా ఎంత బాగా ప్రమోట్ చేస్తుందో '35-చిన్న కథ కాదు'చిత్రం ద్వారా తెలిసింది. ఈ సినిమాకి మీరు(మీడియా) ఇచ్చినన్ని స్టార్స్ నేను ఎప్పుడూ చూడలేదు .చాలా సంవత్సరాల తర్వాత కిడ్స్, ఫ్యామిలీస్ ని థియేటర్స్ లో హౌస్ ఫుల్ గా చూడటం చాలా ఆనందంగా ఉంది' అని అన్నారు హీరో రానా. నివేద థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్ లో నటించిన చిత్రం '35-చిన్న కథ కాదు'. సురేష్ ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మించిన ఈ చిత్రానికి నంద కిషోర్ ఈమాని రైటర్ డైరెక్టర్. సెప్టెంబర్ 6న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా హార్ట్ టచ్చింగ్ ఎమోషన్స్, హోల్సమ్ ఎంటర్ టైన్ తో అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి బ్యూటీఫుల్ బ్లాక్ బస్టర్ హిట్అందుకుంది. ఈ సందర్భంగా మూవీ టీం థాంక్స్ మీట్ ని నిర్వహించింది. ప్రెస్ మీట్‌లో రానా మాట్లాడుతూ.. 35-చిన్న కథ కాదు' సక్సెస్ చాలా తృప్తిని ఇచ్చింది. నివేద థామస్ అద్భుతంగా నటించింది. పెర్ఫార్మెన్స్ తో ఆశ్చర్యపరిచి తన భుజాలపై సినిమాని ముందుకు తీసుకెళ్ళింది. తనతో వర్క్ చేయడం హానర్ గా ఉంది. సురేష్ ప్రొడక్షన్ పిట్టగోడ ద్వారానే విశ్వదేవ్ లాంచ్ అయ్యాడు. 35లో తన నటన సర్ ప్రైజ్ చేసింది. మంచి కథలు చేయాలనే తపన తనని ఇంకా ముందుకు తీసుకెళుతుంది. సినిమాని ఆదరిస్తున్న ఆడియన్స్ అందరికీ థాంక్ యూ. ఈ సక్సెస్ జర్నీ ఇక్కడ నుంచి స్టార్ట్ అవుతుంది. ఇలాంటి మంచి కథలు ఎప్పుడూ మీ ముందుకు తెస్తూనే ఉంటాం' అన్నారు. నివేదా థామస్ మాట్లాడుతూ.. కిడ్స్, ఫ్యామిలీస్ అందరూ వచ్చి ఇది చిన్న సినిమా కాదని చెప్పడం గొప్ప ఆనందాన్ని ఇచ్చింది. ఆడియన్స్ అందరికీ థాంక్.



# నాకు మార్షల్ ఆర్ట్స్ బాగా తెలుసు.. నా జోలికొస్తే అంతే: ఆదాశర్మ

మలయాళ ఫిల్మ్ ఇండస్ట్రీలోని కాస్టింగ్ కౌచ్ తీవ్రతపై జస్టిస్ కె.హేమ కమిటీ ఇచ్చిన రిపోర్ట్ పుణ్యమా అని.. ప్రస్తుతం దేశవ్యాప్తంగా కాస్టింగ్ కౌచ్ అనేది చర్చనీయాంశంగా మారింది. తాజాగా నటి ఆదాశర్మ ఓ ప్రైవేటు ఛానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ కాస్టింగ్ కౌచ్‌కి సంబంధించిన ప్రశ్న ఆమెకు ఎదురైంది. మీ కెరీర్‌లో మీరెప్పుడైనా కాస్టింగ్ కౌచ్‌ని ఎదుర్కొన్నారా? అని ఆదాను అడగ్గా..'మీకు తెలీని విషయం ఏంటంటే.. నాకు మార్షల్ ఆర్ట్స్ బాగా తెలుసు. నాన్‌చాకు తిప్పడంలో నేను ఎక్స్‌పర్ట్. సినిమాల్లో యాక్షన్ సన్నివేశాలు చేసేటప్పుడు ఎంత వేగంగా ప్రతిస్పందిస్తానో.. నాతో ఎవరైనా మిస్‌బిహేవ్ చేస్తే అంతే వేగంగా స్పందిస్తా. పక్కవాళ్ల అభిప్రాయాలు అస్సలు తీసుకోను. మనం ఏ రంగంలో ఉన్నా సపోర్ట్, నెట్‌వర్క్ అవసరం. నాకైతే నా ఇండస్ట్రీలో మద్దతిచ్చేవాళ్లు చాలామంది ఉన్నారు. అందుకే.. నా గురించి పూర్తిగా తెలిసిన ఎవరూ నా జోలికి రారు.' అంటూ అందంగా నవ్వేసింది ఆదాశర్మ.

# ఆ యూట్యూబర్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసిన శివ బాలాజీ

చిత్రపరిశ్రమలోని నటీనటులతో పాటు వారి కుటుంబసభ్యులను టార్గెట్ చేస్తూ వ్యక్తిగతంగా ట్రోల్స్ చేస్తున్నవారిపై ఇప్పటికే కేసులు నమోదయ్యాయి. ఈ విషయంలో మా అధ్యక్షులు మంచు విష్ణు పలు సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. ఈ క్రమంలో తాజాగా నటుడు, 'మా' కోశాధికారి శివ బాలాజీ పోలీసులను ఆశ్రయించారు.సినీ నటీనటులను టార్గెట్ చేస్తూ నిత్యం నెగెటివ్ ట్రోల్స్ చేస్తున్న యూట్యూబర్ విజయ్ చంద్రహాసన్ అనే వ్యక్తిపై హైదరాబాద్ సైబర్ క్రైమ్‌లో శివ బాలాజీ ఫిర్యాదు చేశారు. చంద్రహాసన్ గత కొంత కాలంగా నటీనటులతో పాటు మంచు విష్ణు, ఆయన నిర్మాణ సంస్థ గురించి తప్పుగా చూపుతూ.. ట్రోల్స్ చేస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. చిత్రపరిశ్రమలో భాగమైన మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్‌కు ఉన్న గౌరవాన్ని దెబ్బతీసేలా పలు వీడియోలు క్రియేట్ చేశాడని శివ బాలాజీ పేర్కొన్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు యూట్యూబర్‌కు నోటీసులు పంపారు. కొద్దిరోజుల క్రితం సుమారు 18కి పైగా యూట్యూబ్ ఛానళ్లను రద్దు చేస్తున్నట్లు మంచు విష్ణు ప్రకటించిన విషయం తెలిసిందే. యూట్యూబర్స్‌లో మార్పు రాకుంటే వారిపై మరింత కఠినమైన నిర్ణయాలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# దేవర రాకతో వాయిదా.. ఆలియా భట్ మూవీ టీజర్ చూశారా?

బాలీవుడ్ భామ ఆలియా భట్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం జిగ్రా. ఈ సినిమాకు వాసన్ బాలా దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో వేదాంగ్ రైనా కీలక పాత్ర పోషించారు. తాజాగా ఈ మూవీ టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ సినిమాను ధర్మ ప్రొడక్షన్స్, వయాకామ్18 స్టూడియోస్, ఎటర్నల్ సన్‌షైన్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై నిర్మించారు. ఈ మూవీ నిర్మాతల్లో ఆలియా భట్ ఒకరిగా ఉన్నారు. అలియా భట్ తొలిసారిగా 2022లో డార్లింగ్స్ సినిమాతో నిర్మాతగా మారారు. ఆమె తన ప్రొడక్షన్ హౌస్ ఎటర్నల్ సన్‌షైన్ ద్వారా సినిమాలను నిర్మిస్తున్నారు. కాగా.. ఈ చిత్రం అక్టోబర్ 11 దసరాకు విడుదల కానుంది. మొదట ఈ మూవీని ఈనెల 27న రిలీజ్ చేయాలని భావించారు. కానీ జూనియర్ ఎన్టీఆర్ దేవర మూవీ విడుదల ఉండడంతో నిర్మాతలు వాయిదా వేయాలని నిర్ణయించారు. దీంతో విజయదశమికి జిగ్రా థియేటర్లలో సందడి చేయనుంది.

Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707